epaper.andhrajyothy.com


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

యాదాద్రి భువనగిరి

20

బుధవారం ● 16 ఆగస్టు 2017



యాదాద్రిలో

కొనసాగిన భక్తుల రద్దీ

- క్షేత్రపాలకుడికి శాస్త్రోక్తంగా ఆకుపూజ
- స్వామి సేవలో జెన్‌కో డైరెక్టర్ కేఆర్‌కే రెడ్డి
- నిత్య ఆదాయం రూ.16.04లక్షలు

8లో...



బాలాలయంలో స్వామి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు

- ప్రజలకు చేరువగా... ప్రభుత్వ పాలన...
- 557 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్
- రూ.35లక్షలతో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు సన్నాహాలు
- రక్షిత గోదావరినీటికి రూ.800 కోట్లతో పనులు
- కాళేశ్వరం ప్రాజెక్టుతో 2.50 లక్షల ఎకరాలకు సాగునీరు
- స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

ప్రజలందరికీ... అభివృద్ధి ఫలాలు



మహిళా సంఘాలకు ఆస్తుల పంపిణీ



ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

జిల్లాల పునర్విభజనతో కొత్తగా ఏర్పడిన యాదాద్రి భువనగిరి జిల్లాలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చేనేత శాఖ శకటం



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

20

అన్నదాతకు ఆదరువు

- సీఎంతో మాట్లాడేందుకు 100 మంది రైతుల ఎంపిక
- పంట పెట్టుబడి పథకంపై నేరుగా రైతులతో చర్చించనున్న కేసీఆర్
- ఆ తర్వాత అమలు కోసం మార్గదర్శకాల జారీ

8లో...




అవార్డు అందుకుంటున్న డీఆర్‌డీవో వెంకట్రావ్

ఉత్తమ ఉద్యోగులకు
అవార్డులు


ఆర్ మహేందర్ రెడ్డి, డీఆర్‌వో | పి సంధ్యారాణి, డీసీఎస్‌వో | ఎ.సత్యం, సివిల్ సప్లై డీఎం | ఎన్ సురేందర్, సీపీవో | డాక్టర్ జె ప్రసన్న, డీపీవో


పి శ్రీనివాస్, ఎల్‌డీఎం | డాక్టర్ వి కోట్యానాయక్, డీసీఎస్‌హెచ్‌ఎస్ | పి జోగారెడ్డి, పీఆర్ ఈఈ | ఎస్ శ్రీనివాస్ రావు, డీఎల్‌వో | ఎస్ సూరజ్‌కుమార్, ఆర్డీవో, చౌటుప్పల్


కె వెంకటనర్సయ్య, ఎంపీడీవో, మోత్కూర్ | కె గిరిధర్, సూపరింటెండెంట్, మీ- సేవ | పి కల్పన, సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్ | పి మణెమ్మ సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్ | డి నరేశ్ నాయక్, జూనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్ | వి కవిత, జూనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్ | బాలరాజు, కలెక్టర్ సీసీ | పరమేశ్, కలెక్టర్ వాహన డ్రైవర్


ఎండి జాని, జేసీ వాహన డ్రైవర్ | కె కోటయ్య, ఆఫీసు సబార్డినేట్, కలెక్టరేట్ | నవీన్, సబార్డినేట్, కలెక్టరేట్ | ఎన్ సత్యనారాయణ, సబార్డినేట్, కలెక్టరేట్ | భానోతు భాస్కర్, సబార్డినేట్, కలెక్టరేట్ | ఎం దశరథ, తహసీల్దార్, మోత్కూరు | పి సిద్దార్థ కుమార్, డిప్యూటీ తహసీల్దార్, భువనగిరి | పి వంశీకృష్ణారెడ్డి, ఎంఆర్ఐ, అడ్డగూడూరు


జి దివ్య, జూనియర్ అసిస్టెంట్, యాదగిరిగుట్ట | ఎం రాజయ్య, వీఆర్‌వో, కప్రాయపల్లి | ఎండి అజిమొద్దిన్, సబార్డినేట్, రాజాపేట | టి యాదగిరి గౌడ్, స్వచ్ఛంద కార్యకర్త | జి లక్ష్మీ, తహసీల్దార్, రామన్నపేట | పి రాజశేఖర్, ఎస్ఐ, భువనగిరి రూరల్ | కె మల్లేశ్వరీ, ఎస్ఐ, నారాయణపూర్ | ఎం నాగిరెడ్డి, ఎస్ఐ, యాదగిరిగుట్ట


పి రాజు, ఎస్ఐ, భువనగిరి టౌన్ | పి యాదగిరి, కానిస్టేబుల్, యాదగిరిగుట్ట | సీహెచ్ యాదగిరి, కానిస్టేబుల్, భువనగిరి | ఎన్ సత్యనారాయణ, కానిస్టేబుల్, బొమ్మలరామారం | ఎ వేణుగోపాల్, ఇంటెలిజెన్స్ | కె మాధవరెడ్డి, ఏవో, ఆలేరు | కె శ్రీ ప్రియ, ఏవో, రామన్నపేట | జి విజయసింహారెడ్డి, ఆర్ఐ (సీఎస్)


గంట లింగయ్య, ఏపీఎం, భువనగిరి | పి రమణ, ఏపీఎం, డీఆర్‌డీఏ | డాక్టర్ జి కరుణశ్రీ, సీఏఎస్, ఆలేరు | జి బాలయ్య, ఆరోగ్యమిత్ర, జిల్లా కోఆర్డినేటర్ | పి రామకృష్ణారెడ్డి, ఐబీ డీఈ, యాదగిరిగుట్ట | కె మనోహర్ బాబు, ఈఈ అసిస్టెంట్ | టి రాజేందర్ రెడ్డి, పీఆర్‌డీఈ, భువనగిరి | వి నర్సింహులు, ఏపీసూపర్‌వైజర్ డీపీఆర్‌వో


చంద్రశేఖర్, సహాయ కార్యనిర్వాహణ అధికారి యాదాద్రి దేవస్థానం | గోపాల్, సూపరింటెండెంట్ యాదాద్రి దేవస్థానం | ఎం విష్ణుదీపక్ రెడ్డి ఏఎంవీఐ, భువనగిరి | డాక్టర్ వై శిరీష, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, పులిగిల్ల | జానకి రెడ్డి, ఎంపీడీవో, రామన్నపేట | పి జ్ఞానప్రకాశ్ రావు, సూపరింటెండెంట్ ఆత్మకూర్, ఎంపీడీవో


సుర్వంగ శివలింగం, ఎన్జీవో, యాదగిరిగుట్ట

చికిత్స పొందుతూ యువకుడి మృతి

రాజాపేట: మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన రాసమల్ల కర్ణాకర్ (30) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. 13న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్‌ఐ బీసన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయం చేయాలని మృతదేహంతో ధర్నా

రాజాపేట: ఇంజ రాములు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం కుటుంబ సభ్యులు మృతదేహంతో యజమాని ఇంటి ముందు ఆందోళన నిర్వహించారు. నెమిల గ్రామంలో మోతె భద్రయ్య ఇంటి వద్ద సెంట్రింగ్ పనులు చేస్తుండగా రాములు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన విషయం విధితమే. రాములు కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ధర్నా విరమింపజేసేదు లేదని బీష్మించుకుర్చున్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామని విద్యుత్ అధికారులు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి


క్రాంతి మృతదేహం

చౌటుప్పల్ రూరల్: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని లక్కారం జాతీయ రహదారి పై మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన బత్తుల క్రాంతి(23) హైదరాబాద్ వైపు బైక్ పై వెళ్తూ ముందు వెళ్తున్న లారీని ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలకు గురైన క్రాంతిని హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భువనగిరి క్రైం: రోడ్డు ప్రమాదంలో ఓ యువతి మృతి చెందింది. ఈ సంఘటన మండలంలోని మాసుకుంట గ్రామంలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గంగసాని పల్లి గ్రామానికి చెందిన రెడ్డబోయిన హేమలత(26) భువనగిరి పట్టణంలో గణపతి బ్యాంగిల్స్ స్టోర్ నిర్వహిస్తున్నది. రోజు మాదిరిగా షాపు నిర్వాహణ విధులను ముగించుకుని తన ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలు దేరింది. ఈ క్రమంలో మండలంలోని మాసుకుంట వద్ద బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో హేమలత తలకు తీవ్ర గాయమై రక్తస్రావమైంది. చికిత్స కొరకు 108 సిబ్బంది సహాయంతో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండగా మెరుగైన వైద్యం కొరకు సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. తండ్రి నర్సింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


మోత్కూరులో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న అధికారులు

మోత్కూరు: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ జి.దశరథ, స్త్రీశిశు సంక్షేమశాఖ జిల్లా స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, జడ్పీటీసీ చింతల వరలక్ష్మీ, మార్కెట్ ఛైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎంపీపీ ఓర్సు లక్ష్మీ, సింగిల్ విండో ఛైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, డీసీసీబీ మేనేజర్ జ్యోతి, టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, వంగాల సత్యనారాయణ, గౌరు శ్రీనివాస్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కోమటి మత్స్యగిరి, రిటైర్డు ఉద్యోగుల సంఘం తాలూకా యూనిట్ అధ్యక్షుడు బద్దం యాదిరెడ్డి, హెచ్‌ఎం ఎ.వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న, పాలకేంద్రం ఛైర్మన్ శ్యామల వెంకట్‌రెడ్డి, జాగృతి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్టూడెంట్ కన్వీనర్ నర్రె నరేష్ తమ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలు ఎగురవేశారు.

మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాపంచాయతీలలో సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బుజిలాపురంలో వార్డు సభ్యుడు గుగ్గిళ్ల రామయ్య విద్యార్థులకు టై, బెల్టులు అందజేశారు. పొడిచేడులో గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నర్రె నరేష్ రూ.వెయ్యి, రూ.500 చొప్పున నగదు ప్రోత్సాహక బహుతులు అందజేశారు.

అడ్డగూడూరు: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ జ్యోతి, ఏఎస్‌ఐ ఎం.బాసు, ఏవో అరుణకుమారి, పీహెచ్‌సీ డాక్టర్ మురళీధర్, సింగిల్‌విండో ఛైర్మన్ చిత్తలూరి హన్మంతరావు, హెచ్‌ఎం అనంతరెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, టీడీపీ మండల కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, అంబేద్కర్ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు బాలెంల విద్యాసాగర్, బీజేపీ మండల అధ్యక్షుడు మేకల ఇమానియల్ తమ తమ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలు ఎగురవేశారు. లక్ష్మీదేవికాల్వ పాఠశాలలో ఉద్యోగ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎస్‌ఎస్‌సీలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు పొన్నాల సంహిత, కంచుగట్ల హారికకు సిల్వర్ మెడల్స్, రూ.వెయ్యి చొప్పున నగదు పారితోషికం అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సహకార సంఘం గౌరవాధ్యక్షుడు కానుగుల రాము, సర్పంచ్ పొన్నాల చంద్రకళ, ఎంపీటీసీ బొమ్మగాని అంజమ్మ, హెచ్‌ఎం ఎన్.రామచంద్రయ్య, ఎస్‌ఎంసీ ఛైర్మన్ బి.విజయ్‌కుమార్, ఉపసర్పంచ్ వీరయ్యపాల్గొన్నారు.


అడ్డగూడూరులో..

శ్రీకాంతాచారి ఆశయాలను సాధించాలి


కేక్ కట్‌చేస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

మోత్కూరు : తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి ఆశయాలను సాధించాలని పలువురు విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కాసోజు శ్రీకాంత్‌చారి 29వ జయంతిని మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. శ్రీకాంత్‌చారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు దామరోజు సత్యనారాయణచారి, ప్రధానకార్యదర్శి డి.సతీష్‌చారి, దేవేంద్రాచారి, హన్మకొండ అంజయ్య, నర్సింహచారి, వెంకన్న, రమేష్, శ్రీనివాస్, ఎం.బ్రహ్మచారి, జగన్, కె.బ్రహ్మచారి, పి.శేఖర్, ఎన్.వీరాచారి, శ్రీను, జలేంద్రాచారి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తెలంగాణ మలి ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్‌చారి జయంతి వేడుకలను మంగళవారం అడ్డగూడూరులో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఆర్.విశ్వనాథం, గౌరవ సలహాదారు యు.జనార్ధనాచారి, ఉపాధ్యక్షుడు మల్లాచారి, అచ్చయ్య, నాగాచారి, అనంతాచారి, వీరస్వామి, సైదాచారి తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీదేవికాల్వలో సర్పంచ్ పొన్నాల చంద్రకళ, పొన్నాల వెంకటేశ్వర్లు, యువకులు బొమ్మగాని శ్రీనివాస్, కన్నెబోయిన మహేష్, పర్రెపాటి వెంకటేష్, ప్రవీణ్, కార్తిక్, కె.రాజు, కె.వంశీ తదితరులు పాల్గొన్నారు.

వేనారెడ్డి అరెస్టుకు నిరసనగా రాస్తారోకో


మోత్కూరులో రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

మోత్కూరు: జాతీయ జెండావిష్కరణకు వెళుతున్న కాంగ్రెస్ నాయకుడు కొప్పుల వేనారెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఆపార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. అరెస్టు చేసిన వేనారెడ్డిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నాయిని ప్రవీణ్‌కుమార్, మహిళా మండలి అధ్యక్షురాలు అన్నెపు పద్మనర్సింహ, పి.నర్సింహ, డాక్టర్ ఎల్.రఘువర్ధన్‌రావు, మందుల సురేష్, అవిశెట్టి సుధాకర్, గుండు శ్రీను, ఎ.నర్సింహ, పి.శేఖరాచారి, ఎ.మల్లేష్, కె.రాములు, కె.యాదగిరి, వి.రాములు, కె.గణేష్, ప్రవీణ్, ఆదిత్య, రాజు, వెంకన్న, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: సూర్యాపేటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొప్పుల వేనారెడ్డిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేనారెడ్డిని వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

కోటమర్తి సర్పంచ్ చెక్ పవర్ రద్దు

అడ్డగూడూరు: మండలంలోని కోటమర్తి గ్రామ సర్పంచ్ సురుగుల జెన్నయ్య చెక్ పవర్ రద్దు చేస్తూ యాదాద్రిభువనగిరి కలెక్టర్ అనితారామచంద్రన్ ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచ్ జెన్నయ్య గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అదే గ్రామానికి చెందిన శీల కుమార్ గతం లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆయన ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన అధికారులు నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలడంతో చెక్ పవర్ రద్దు చేసి, ఈవోపీఆర్‌డీకి చెక్‌పవర్ ఇచ్చారు.

రేపల్లె ప్యాసింజర్ రైల్ ఇంజన్‌లో సాంకేతిక లోపం

భువనగిరి రూరల్: సికింద్రాబాద్ నుంచి రేపల్లె వెళ్తున్న ప్యాసింజర్ రైలు ఇంజన్‌లో సాంకేతిక లోపంతో మండలంలోని బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్‌లో సుమారు గంటపాటు నిలిచిపోయింది. దీంతో రైల్వే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైలు డ్రైవర్ ఈ విషయాన్ని సికింద్రాబాద్ రైల్వే అధికారులకు సమాచారం అందచేసాడు. దీంతో సికింద్రాబాద్ నుంచి మరో రైల్ ఇంజన్‌ను పంపించి రేపల్లే ప్యాసింజర్‌ను పునరుద్ధరించారు.

రెవెన్యూశాఖను వ్యవసాయశాఖలో కలపొద్దు

మోత్కూరు: రెవెన్యూశాఖను వ్యవసాయశాఖలో కలపాలన్న ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెవెన్యూశాఖను ప్రక్షాళన చేసి ఆశాఖను పటిష్టం చేయడానికి బదులు వ్యవసాయశాఖలో విలీనం చేస్తామనడం శోచనీయమన్నారు. సమావేశంలో కూరెళ్ల రాములు, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యుడు దేవరపల్లి అశోక్‌రెడ్డి, పసునూరి చంద్రారెడ్డి, పైళ్ల రాంరెడ్డి, మెంట ఎల్లయ్య, రాములమ్మ, మైసయ్య పాల్గొన్నారు.

క్రిమి సంహారక మందు తాగి మహిళ ఆత్మహత్య

వలిగొండ: క్రిమ సంహారక మందు తాగి ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన మండలంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... మండలంలోని అర్రూరు మదిరె నర్సయ్యగూడెంకు చెందిన లూర్దు మారయ్య భార్య పసల టేకులమ్మ(45) క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. చికిత్స నిమిత్తం 108 సిబ్బంది భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు.

కేంద్రాలకు నాణ్యమైన పాలు పోయాలి

ఆత్మకూరు(ఎం) : నాణ్యమైన పాలు అందించి పాల ఉత్పత్తి కేంద్రాలను బలోపేతం చేయాలని మోత్కూరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ రవీందర్ కోరారు. మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్ మృతిచెందిన పాడి రైతులు సుంకరి యాదగిరి, ఏనుగు నర్సిరెడ్డి కుటుంబాలకు మంగళవారం రూ.50 వేల చొప్పున చెక్కులు అందించి మాట్లాడారు. పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో 72 మంది పాడి రైతులకు క్యాన్లు పంపిణీ చేశారు. అనంతరం పాల సంఘం మాజీ చైర్మన్ సుంకరి అంజయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ ఆలంశెట్టి వెంకటేశం, డైరెక్టర్లు పి.భిక్షపతి, జి.ఎలేందర్, ఎస్.వెంకటేశం, కార్యదర్శి ఎస్.హరిబాబు, నాయకులు ఎ.యాదగిరి పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు


గుట్ట : జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ స్వప్న


ఆలేరు : తహసీల్దార్ కార్యాలయంలో..


బొమ్మలరామారం : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ జయమ్మ

నియోజకవర్గవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, పార్టీ కార్యాలయాలపై జెండాలు ఆవిష్కరించి మాట్లాడారు.

యాదాద్రి రూరల్ : పట్టణ, మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీపీ గడ్డమీది స్వప్న, సీఐ ఆంజనేయులు, డీఎం కిషన్‌రావు, సర్పంచ్ బూడిద సాలమి, పీహెచ్‌సీ రామయ్య, అదనపు ఏడీ సంధ్యారాణి, ఎంఈవో వనం రాజారాములు, పీఏసీఎస్ చైర్మన్ ననబోలు శ్రీనివాస్‌రెడ్డి, వార్డెన్ చంద్రశేకరయ్య, ప్రధానోపాధ్యాయులు సాయిలు, అరుణ, డీసీసీ అధ్యక్షుడు భిక్షమయ్యగౌడ్, కర్రె వెంకటయ్య, పులిగిళ్ల బాల్‌రాజ్‌గుప్త, సెంట్రల్ బ్యాంకు జోగయ్య, రెడ్డి సంఘం నాయకులు బొబ్బిలి దామోదర్‌రెడ్డి, రాంరెడ్డి, భాస్కర్‌గౌడ్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రాజాపేట : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సత్యనారాయణ, తహసీల్దార్ రాంమ్మూర్తి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బీసన్న, రాజాపేట కోటపై సర్పంచ్ ఊట్కూరి భాగ్యలక్ష్మి, పీహెచ్‌సీలో మండల వైద్యాధికారి అశ్విన్‌కుమార్, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ జాతీయ పతాకాలు ఎగురవేశారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పతాకావిష్కరణ చేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

బొమ్మలరామారం : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొల్లంపల్లి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయమ్మ, పీఏసీఎస్ కార్యాలయం ఎదుట చైర్మన్ మోకు మధుసూదన్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్ఐ వెంకట్ జాతీయ జెండా ఎగురవేయగా ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల ఎదుట సర్పంచ్‌లు, పలు రకాల పార్టీ కార్యాలయాల ఎదుట ఆయా పార్టీల అధ్యక్షులు, యువజన సంఘాల అధ్యక్షులు జెండా ఎగురవేశాడు. మర్యాల గ్రామంలో గల గోసుకొండ బాల్‌రెడ్డి ట్రస్ట్ నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సుమారు 20మంది విదేశీ యువత పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంగడి నవనీత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటయ్య, సహకార సంఘం కార్యాలయంలో బీసీసీడీ డైరెక్టర్ పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పాల కేంద్రంలో బోయిని నర్సయ్య, పీహెచ్‌సీలో డాక్టర్ చంద్రారెడ్డి, పశువైద్యశాలలో డాక్టర్ జనార్ధన్, ఎస్‌బీఐలో మేనేజర్ శోభారాణి, ఉన్నత పాఠశాలలో శేషగిరిరావు, పడాల డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్, రామాపురం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ స్లీవరాజు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్‌వో అనిత జాతీయ జెండా ఆవిష్కరించారు.

ఆత్మకూరు(ఎం) : స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీపీ కె.భాగ్యశ్రీ, తహసీల్దార్ జూలూరు నర్సింహ, ఎస్ఐ డి.అనిల్, సర్పంచ్ బీసుచందర్, సింగిల్‌విండో చైర్మన్ జె.శేఖర్‌రెడ్డి, హెచ్ఎంలు ఎస్.భాస్కర్, దేవచిత్తం, పశువైద్యాధికారి కె.గిరి, వార్డెన్లు మారయ్య, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కె.నరేందర్, బి.సత్యనారాయణ, బి.ఉప్పలయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జె.నగేష్, ఎన్‌వైఎం అధ్యక్షుడు పి.మల్లేశం, ఏఈ రాములు, డీసీఎం డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు ఎ.రవీందర్‌రెడ్డి తమ కార్యాలయాల ఎదుట జాతీయ జెండా ఎగురవేశారు.

యాదాద్రి టౌన్ : కొండపైన అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో స్వామి దర్శనాల కోసం వచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాలపై దేవస్థాన సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఈవో గీతారెడ్డి సూచించారు. మంగళవారం ఆమె దేవస్థాన ప్రధాన కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేవస్థానంలో ఉత్తమంగా విధులు నిర్వర్తించిన సీనియర్ అసిస్టెంట్ కృష్ణస్వామి, జూనియర్ అసిస్టెంట్ శంకర్‌ను సన్మానించారు.


తుర్కపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


మోటకొండూర్ : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణమూర్తి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అశోక్‌కుమార్, మండల వనరుల కేంద్రం లో లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సుజాత, గురుకుల పాఠశాలలో ప్రాధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ శ్రవణ్‌కుమార్, పశువైద్యశాలలో రాంమోహన్‌రావు, బీజేపీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి తదిత రులు జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

ఆలేరు : జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి నాగరాణి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం విజయకుమారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కె అనసూయ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ సుమలత, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నర్సింహులు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దాసి సంతోష్, కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ జనగాం ఉపేందర్ రెడ్డి, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, అధికారులు బాలస్వామి, వీరస్వామి, చంద్రకళ,మీన, అనిల్‌కుమార్, వైస్ ఎంపీపీ కె కిష్టయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీలు మురళి, రవి, ఆనందం, పిక్క శ్రీను, మాదాని పుష్ప పిలిప్, సర్పంచ్‌లు గంగుల శ్రీనివాస్, మొగులగాని మల్లేశం, బి రాంప్రసాద్, బాలరాజు, తిరుపల్లి సబిత, వై పద్మ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని మరచిన విద్యాశాఖ

బొమ్మలరామారం : దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ విద్యార్థి దశ నుండే స్వాతంత్ర్య దినోత్సవాన్ని పాఠాల రూపంలో తెలుపుతున్న విద్యాశాఖనే మండలంలో జెండా ఎగురవేయడం మరిచారు. ఎంఈవో కార్యాలయం ఎదుట గతేడాది నుంచి జెండా ఎగురవేయడాన్ని మానేశారు. మండల స్థాయి అధికారి జెండా ఎగురవేయకపోవడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి


ప్రవీణ్

బొమ్మలరామారం : చిన్నారులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వ చేపట్టిన తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కోరారు. మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 15ఏళ్ల లోపు పిల్లలకు సోకే వ్యాధుల్లో తట్టు, రుబెల్లా ప్రాణాంతకరమైనదని, దీని నివారణకు ప్రపంచవ్యాప్తంగా ఒకే సూది మందు వ్యాక్సిన్‌ను కనిపెట్టారన్నారు. ఆ వ్యాక్సిన్ ప్రపంచ వ్యాప్తంగా 9నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 17నుంచి సెప్టెంబర్ 23 వరకు పిల్లలకు వ్యాక్సిన్ వేస్తామన్నారు. మండలవ్యాప్తంగా 7,360 మంది చిన్నారులను ఇప్పటివరకు గుర్తించామని వీరిలో మొదట 15రోజులు ప్రభుత్వ, ప్రైవేట్ అంగన్‌వాడీ కేంద్రాల్లో వ్యాక్సిన్ వేయిస్తామన్నారు. టీకాలు వేసే వారికి ముందస్తుగా ట్రైనింగ్ ఇచ్చామన్నారు. 15రోజుల నుంచి ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు, పాఠశాలల ఉపాధ్యాయులకు, పలువురి సంఘాల నాయకులకు, సర్పంచ్‌లకు వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించామన్నారు. వ్యాక్సిన్ వేసే సమయాన చిన్నారుల తల్లిదండ్రులు తప్పనిసరిగా తప్పక పక్కనే ఉండాలన్నారు.

శ్రీకాంత్‌చారి త్యాగం వెలకట్టలేనిది



ఆత్మకూరు(ఎం) : తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంత్‌చారి ఆత్మత్యాగం వెలకట్టలేనిదని ఎంపీపీ కె.భాగ్యశ్రీ అన్నారు. శ్రీకాంత్‌చారి జయంతి సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె.నర్సింహ, జడ్పీటీసీ జి.మల్లేశం, ఎంపీడీవో జి.అంబాబాయి, వైస్ ఎంపీపీ ఎ.దయాకర్‌రెడ్డి, సర్పంచ్ బీసుచందర్ పాల్గొన్నారు.

వెల్లివిరిసిన జాతీయభావం

● నియోజకవర్గవ్యాప్తంగా వాడవాడలా జాతీయ పతాకాల ఎగురవేత ● పాల్గొన్న నాయకులు, అధికారులు



కలెక్టరేట్‌లో జాతీయ పతకం ఆవిష్కరిస్తున్న కలెక్టర్



జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు

నియోజకవర్గవ్యాప్తంగా వాడవాడలా ముువ్వన్నెల జాతీయ పతకాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు.

భువనగిరి టౌన్/ రూరల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డితో కలిసి స్థానిక పార్టీ కార్యాలయంతో పాటు వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు.

భువనగిరి కలెక్టరేట్ : స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. మంగళవారం ఆమె కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఎగురవేసి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సామాన్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్కు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేసీ జి.రవినాయక్, డీఆర్వో రావుల మహేందర్‌రెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

భువనగిరి టౌన్/ రూరల్ : మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వెంకటేశ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ భవనంలో చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, డీసీపీ కార్యాలయంలో డీసీపీ పివై.గిరి, సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో ఎంవీ.భూపాల్ రెడ్డి, డీటీవో కార్యాలయంలో డీటీవో సురేందర్‌రెడ్డి, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఎస్ఈ వెంకన్న, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ కార్యాలయాల్లో జిల్లా అధికారులు శారద, రామారావు, జీఎస్ఎస్ కుమారి, సత్యనారాయణ, మంగ్తానాయక్, ఎక్సైజ్ కార్యాలయంలో ఈఎస్ కృష్ణప్రియ,సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్టార్ ఎస్.సహదేవ్, ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ కోట్యానాయక్, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో ఆర్.రోహిణితో పాటు పలు కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు.

రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ...

బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పీవీ.శ్యాంసుందర్‌రావు, స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ, జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద మునిసిపల్ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల, టీడీపీ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు,సీపీఎం కార్యాలయంలో కార్యదర్శి ఎండీ.జహంగీర్, వివిధ ప్రాంతాల్లో నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగెళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, తదితరులు జాతీయ జెండా ఎగురవేశారు. అదేవిధంగా మేరు సంఘం కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కీర్తి సత్యనారాయణ, పద్మశాలి భవనంలో సంఘం అధ్యక్షుడు చుంచు నాగభూషణం, వాసవీ క్లబ్‌లో అధ్యక్షుడు బల్లి దయాకర్, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు శెట్టి బాలయ్యయాదవ్, ఏబీవీపీ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ బట్టు నవీన్, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు బండారి నారాయణ, స్వర్ణకారుల సంఘం భవనంలో జిల్లా అధ్యక్షుడు వెల్దుర్తి బాలశంకర్, తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

విద్యాసంస్థల్లో..

ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆర్.భాస్కర్, జాగృతి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.సూర్యనారాయణరెడ్డి, గౌతమి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పీఎస్.మంజుల, నవభారత్ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్.ప్రభాకర్‌గౌడ్, స్టాన్‌ఫోర్డు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కర్తాల శ్రీనివాస్, స్నేహ డిగ్రీ కళాశాలలో పి.రవీందర్, యూనిటీ కళాశాలలో ఆకుల సుధాకర్, గీతాంజలి కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్‌బీ.మల్లేశం, వాత్సల్య విద్యా సంస్థల్లో చైర్మన్ డి.అనంతరాములు జాతీయ జెండా ఎగురవేశారు.

భువనగిరి రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. చందుపట్లలో పీఏసీఎస్ చైర్మన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, గోద శ్రీనివాస్‌గౌడ్, కోట పెద్దస్వామి, ఎడ్ల సుమిల, కట్కూరి భాగ్యమ్మ, అరుణ, మాధవి, పాలశీతలీకరణ కేంద్రంలో మేనేజర్ రమేష్‌బాబు, పాల సంఘం చైర్మన్లు మొలుగు లక్ష్మయ్య, చిలుకూరి బలరాంరెడ్డి, యూనిటీ విద్యాసంస్థల్లో చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, రాయిగిరిలో యువజన సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ తదితరులు జెండాలు ఎగురవేశారు.

బీబీనగర్ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోలి ప్రణీత, తహసీల్దార్ కార్యాలయంలో డిటీ కృష్ణ, పీహెచ్‌సీలో, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ స్వరూపారాణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సురేష్‌కుమార్, సింగిల్ విండో కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ సంజీవరెడ్డి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం మల్లేశ్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో శ్రవణ్‌కుమార్, పశువైద్య కేంద్రంలో పశువైద్యాధికారి వాసు, జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాతి కుమారస్వామి జాతీయ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని 27గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.



టీఎన్జీ భవన్ లో పతాకం ఆవిష్కరిస్తున్న ఉపేందర్‌రెడ్డి



విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్

ఉల్లాసం.. ఉత్సాహంగా.. కలెక్టర్ ఎట్ హోం

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం సాయంత్రం యాదాద్రి భువనగిరి కలెక్టరేట్‌లో ఎట్‌హోం కార్యక్రమం దేశభక్తి గేయాలు.. హాస్యపు జల్లులు, చమత్కార మాటల మధ్య ఉల్లాసంగా ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. కలెక్టర్ అనితా రామచంద్రన్ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జిల్లా అధికారులు, ప్రముఖులకు ఈ సందర్భంగా తేనీటి విందును ఏర్పాటు చేశారు. ప్రముఖ కవి గాయకులు పోరెడ్డి రంగయ్య, గాయకులు అనుమల ప్రభాకరచారి, అమీద్ పాషతో పాటు జిల్లా వ్యవసాయ అధికారి పి.హరినాథ్ బాబు, జిల్లా సహకార అధికారి డాక్టర్ ప్రసన్న పాటలను పాడి అలరింపచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, డీసీపీ యాదగిరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్, గోమారి సుధాకర్‌రెడ్డి తదితరలుఉ పాల్గొన్నారు.

టీఎన్జీవో భవన్‌లో

టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ వద్దగల భవనం వద్ద రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



ఖిల్లాను సందర్శించి వస్తున్న పర్యాటకులు

భువనగిరి ఖిల్లాపై పర్యాటకుల హోరు

భువనగిరి టౌన్ : భువనగిరి ఖిల్లాపై స్వాతంత్ర్య దినోత్సవ సందడి నెలకొంది. ఖిల్లాపై భారీ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పెద్ద సంఖ్యలో పర్యాటకులు ఖిల్లాను సందర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడి నెలకొంది. టికెట్ కౌంటర్, వాహనాల పార్కింగ్ కిక్కిరిసిపోయింది. మౌళిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడ్డారు. ఖిల్లాపై ఎగురవేసిన భారీ జాతీయ పతాకం అందరిని ఆకర్షించింది.

ఆర్‌అండ్‌బీ రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి చంద్రారెడ్డి

బీబీనగర్ : మండలంలోని పలు మార్గాల్లో నత్తనడకన కొనసాగుతున్న ఆర్‌అండ్‌బీ రోడ్డు పనులను సత్వరమే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి, కొండమడుగు మెట్టు, బొమ్మలరామారం, బీబీనగర్, నాగిరెడ్డిపల్లి, ఆర్‌అండ్‌బీ రోడ్లతో పాటు బీబీనగర్‌లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి ఏళ్ల గడుస్తున్నా నేటికీ పూర్తి కాకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంట్రాక్టర్లు సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లే పనులు మందగించాయని ఇష్టానుసారంగా అస్తవ్యస్తంగా చేపడుతున్న పనుల వల్ల ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్న పట్టించుకునే దిక్కు లేరన్నారు. కార్యక్రమంలో ఎరుకలి భిక్షపతి, సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు ఓవల్దాసు శ్రీనివాస్, టంటం వెంకటేశ్, కందాడి దేవేందర్ రెడ్డి, హరికృష్ణ, జంగయ్య పాల్గొన్నారు.



'ఉత్తమ' సేవకులు

● జిల్లాలో 205మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇద్దరు స్వచ్ఛంద కార్యకర్తలకు ప్రశంసాపత్రాల ప్రదానం

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు పెద్దసంఖ్యలో ప్రశంసాపత్రాలు అందించారు. జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పభుత్వ విప్ గొంగిడి సునీత, కలెక్టర్ అనితారామచంద్రన్, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. ప్రశంసలు పొందిన వారిలో 205మంది ప్రభుత్వ ఉద్యోగులు కాగా.. ఇద్దరు స్వచ్ఛంద కార్యకర్తలు ఉన్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకున్న వారి వివరాలు శాఖల వారిగా...

జిల్లా స్థాయి అధికారులు : జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి వెంకట్రావ్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.మహేందర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి పి.సంధ్యారాణి, పౌరసరఫరాల సంస్థ ఎ.సత్యం, డీసీపీవో ఎన్.సురేందర్, జిల్లా సహకార అధికారి డాక్టర్ జె.ప్రసన్న, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోట్యానాయక్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.శ్రీనివాస్, పీఆర్‌ఈఈ పి.జోగిరెడ్డి, జిల్లా కార్మిక అధికారి ఎస్.శ్రీనివాస్‌రావు,చౌటుప్పల్ ఆర్డీవో ఎస్.సూరజ్‌కుమార్.

రెవెన్యూ శాఖ(కలెక్టరేట్) : ఎల్.సుధ(సూపరింటెండెంట్), కె.గిరిధర్(సూపరింటెండెంట్), పి.కల్పన(సీ.అ), పి.మణెమ్మ(సీ.అ), డి.నరేష్‌నాయక్(జూ.అ), వి.కవిత(జూ.అ), బాలరాజు(కలెక్టర్‌సీసీ), పరమేష్ (కలెక్టర్ డ్రైవర్), ఎండీ జాని(జేసీ డ్రైవర్), కె.కోటయ్య(ఆఫీస్ సబార్డినేట్), నవీన్(ఆఫీస్ సబార్డినేట్,) ఎన్.సత్యనారాయణ(ఆఫీస్ సబార్డినేట్), బి.భాస్కర్(ఆపీస్ సబార్డినేట్)

భువనగిరి రెవెన్యూ డివిజన్ : ఎం.దశరథ(తహసీల్దార్ మోత్కూరు), పిజ సిద్ధార్థ(డీటీ భువనగిరి), పి.వంశీకృష్ణారెడ్డి(ఎంఆర్‌ఐ అడ్డగూడూరు), జి.దివ్య, జూ.అ యాదగిరిగుట్ట, ఎం.రాజయ్య వీఆర్‌వో, కప్రాయిపల్లి, అడ్డగూడురు, ఎండీ.అజీమొద్దీన్ ఆఫీస్ సబార్డినేట్, రాజాపేట, పి.రమేష్ నైట్‌వాచ్‌మెన్, తుర్కపల్లి

చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ : జి.లక్ష్మి (తహసీల్దార్, రామన్నపేట), బి.రాజేష్ (డీటీ, ఆర్డీవో కార్యాలయం), యూ.రాజేష్ (సీ.అ, పోచంపల్లి), వై.వాసవి (జూ.అ, ఆర్డీవో ఆఫీస్), జి.వెంకట్‌రెడ్డి (వీఆర్‌వో, మల్కాపూర్, చౌటుప్పల్), ఎండీ.మహబూబ్‌పాష (ఆఫీస్ సబార్డినేట్ చౌటుప్పల్)

పోలీస్ శాఖ: రాజశేఖర్ (ఎస్‌ఐ, భువనగిరి రూరల్), కె.మల్లేశ్వరి (ఎస్‌ఐ, నారాయణపూర్), ఎం.నాగిరెడ్డి (ఎస్‌ఐ, యాదగిరిగుట్ట), బి.నాగన్న (ఎస్‌ఐ, రామన్నపేట), పి.రాజు, (ఎస్‌ఐ భువనగిరిటౌన్), శివశంకర్ (ఎస్‌ఐ సీసీఆర్‌బీ రాచకొండ), ఎస్.వెంకటరాజు (ఎఆర్‌ఎస్‌ఐ హెడ్‌క్వార్టర్), జి.యుగేంధర్ (హెచ్‌సీ1547 చౌటుప్పల్), డి.సురేష్ అమర్‌నాథ్ (హెచ్‌సీ 2433 సీసీఆర్‌బీ), ఎస్.రమేష్ (హెచ్‌సీ, ఎఆర్ హెడ్‌క్వార్టర్), సీహెచ్.యాదగిరి (పీసీ 142, భువనగిరి రూరల్), పి.యాదగిరి (పీసీ 1656, యాదగిరిగుట్ట), జె.ధన్‌సింగ్ (పీసీ 4514 అడ్డగూడూరు), డి.మురళి, (పీసీ3825, బీబీనగర్), ఎన్.సత్యనారాయణ (పీసీ 131, బొమ్మలరామారం), ఎం.మధుసూదన్‌రెడ్డి (పీసీ 389, బొమ్మలరామారం)

ఇంటలిజెన్స్ శాఖ : ఆకుల వేణుగోపాల్ (హెచ్‌సీ 650, డీఎస్పీ ఇంటలీజన్సీ), వి.సైదయ్య (పీసీ1073 డీఎస్పీ ఇంటలీజన్సీ), యె.రాజు (పీసీ 3038, డీఎస్పీ ఇంటలీజన్సీ)

జైళ్ల శాఖ : కె.రమేష్‌బాబు, వార్డర్, సబ్‌జైలు, భువనగిరి.

వ్యవసాయ శాఖ : కె.మాధవరెడ్డి (ఏవో, ఆలేరు), కె.శ్రీప్రియ (ఏవో, రామన్నపేట), నర్సింహ (ఏఈవో, నారాయణపూర్), శ్రావ్య (ఏఈవో, యాదగిరిగుట్ట), సయ్యద్ (మౌజామ్, సీ.అ, డీఏవో)

ఆడిట్‌శాఖ : గిరి రాంప్రసాద్ (సీనియర్ ఆడిటర్), సతీష్ (సీనియర్ ఆడిటర్)

బీసీ సంక్షేమం : కె.ఇమ్యానియల్ (హెచ్‌డబ్లూవో, బీసీ బాలుర హాస్టల్ భువనగిరి), కె.చంద్రశేఖర్ (హెచ్‌డబ్లూవో, బీసీ బాలుర హాస్టల్ చౌటుప్పల్)

ప్రణాళిక శాఖ : ఎఎస్ మల్లీశ్వరి (ఎస్‌వో), డి.బాలరాజు, (సీ.అ), ఎస్.అఖిలేష్ (డీఈవో)

పౌరసరఫరాల శాఖ : వి.ఆంజనేయులు (డీటీసీఎస్), ఆర్.వెంకట్‌రెడ్డి (ఆర్‌ఐసీఎస్), విజయసింహారెడ్డి (ఆర్‌ఐ సీఎస్)

పౌర సరఫరాల సంస్థ : జె.హరీష్ (అసిస్టెంట్ మేనేజర్), బి.దయానంద్ (ఆఫీస్ సబార్డినేట్)

సహకార శాఖ : ఎం.రఘునందన్‌రావు (అసిస్టెంట్ రిజిస్ట్రార్), ఎస్‌కే.ఫరీద్ అహ్మద్, (సీ. ఇన్‌స్పెక్టర్), పి.ప్రిన్సిడేవిడ్ (జూ. అ)

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ : టి.సంపత్ కుమార్ (మేనేజర్ హెచ్‌ఆర్), జి.లింగయ్య (ఏపీఎం భువనగిరి), కేపీ.రాజు (ఏపీఎం), పి.రమణ (ఏపీఎం), బిందు శ్రీను, (సీసీవో రాజాపేట), ఎం.శ్రీనివాస్ (అడ్మిన్ అసిస్టెంట్), ఎస్.కరుణాకర్ (ఏపీవో), బి.రాజశేఖర్ (ఇంజనీరింగ్ కన్సల్టెంట్, తుర్కపల్లి), జె.రత్నమ్మ (సీవో, ఏఏ పోచంపల్లి), బి.శ్రీనివాస్ (సీవోఏఏ), బి.సైదయ్య, (టెక్నికల్ అసిస్టెంట్), సిహెచ్ నర్సింహ (ఫీల్డ్ అసిస్టెంట్, నారాయణపూర్)

వైద్య ఆరోగ్యశాఖ : డాక్టర్ సుమన్ కల్యాన్ (మెడికల్ ఆఫీసర్ వేములకొండ), ఎం.నాగమ్మ (ఎంపీహెచ్‌ఏ మునిపంపుల), ఎ.లలిత (స్టాఫ్‌నర్స్, యాదగిరిగుట్ట), ఎండీ జమాల్‌షరీఫ్ (ఎల్‌డీసీ, వేములకొండ), ఏకే.జిలాని (ఆఫీస్ సబార్డినేట్, డీఎంహెచ్‌వో)

వైద్యవిధాన పరిషత్ : డాక్టర్ కరుణశ్రీ (సీహెచ్‌సీ, ఆలేరు), ఖాజా అయూబ్ (సీ.అ సీహెచ్‌సీ చౌటుప్పల్), దొడ్డ శ్రీదేవి (స్టాఫ్‌నర్స్, ఏరియా ఆసుపత్రి భువనగిరి), కరుణాకర్, (సీ.అ. రామన్నపేట)

ఆరోగ్యశ్రీ : జి.బాలయ్య (నెట్‌వర్క్, ఆరోగ్యమిత్ర), బుడిగె జ్యోతి (ఆరోగ్యమిత్ర, బొమ్మలరామారం)

విద్యాశాఖ : సుదర్శనం స్రవంతి (సీ. అ. డీఈవో ఆబ్కారీశాఖ), ఎస్.కృష్ణయ్య (ఎస్‌ఐ ఈఎస్ ఆఫీస్), పి.రాకేష్‌రాజు (జూ.అ, విష్ణువర్ధన్‌రెడ్డి), జి.శ్రీనివాస్ కానిస్టేబుల్

అగ్నిమాపక శాఖ : ఎండీ.ఫయిజ్‌ఖాన్ (చౌటుప్పల్), వి.పాండు (భువనగిరి), వి.రామయ్య (భువనగిరి)

మత్స్య శాఖ: లక్‌వత్ రవి (ఫీల్డ్‌మెన్)

అటవీశాఖ : వై.శ్రీనివాస్ (ఎఫ్‌ఆర్‌వో), సీహెచ్.వెంకటయ్య (డిప్యూటీ ఆర్‌వో), సీహెచ్.రాములు (ఎఫ్ఎస్‌వో), పి.శ్రీనివాస్ (బీట్ ఆఫీసర్), బి.వకుల కుమారి (బీట్ ఆఫీసర్), ఎం.రమణ (టెక్నికల్ అసిస్టెంట్), కె.రవీందర్ (డీపీవో)

చేనేత, జౌళిశాఖ : హెచ్.వెంకట్‌రావు (డీవో), వి.సునీత (ఏడీవో)

ఉద్యానవన శాఖ : పులి ఆంజనేయులు (ఏసీవో), లెంకల ప్రదీప్తి (హెచ్‌వో), కొమ్మినేని అర్చన (ఎంఎల్‌హెచ్, తుంగ స్వామి (జూ.అ)

పరిశ్రమల శాఖ : డి.పద్మభూషణ్‌రాజు (అసిస్టెంట్ డైరెక్టర్)

నీటిపారుదల శాఖ : పి.రామకృష్ణారెడ్డి (డిప్యూటీ ఈఈ), కె.మనోహర్‌బాబు (ఏఈఈ), ఏ.విజయ్‌కుమార్ (ఏఈఈ), ఏ.శాలిని (ఏఈఈ), కె.లక్ష్మయ్య, (ఆఫీస్ సబార్డినేట్)

ఇంటర్మీడియేట్ బోర్డు : కె.రవీంద్రప్రసాద్ (ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వలిగొండ), బి.రాంరెడ్డి (జూనియర్ లెక్చరర్ చౌటుప్పల్), ఆర్.గోపాల్ (జీజేసీ, ఆలేరు), ఆర్.రమేష్, (సీ. అ, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల భువనగిరి), ఎ.బాలరాజు (రి.అ, ప్రభుత్వ డిగ్రీకాలేజీ రామన్నపేట)

మార్కెటింగ్ శాఖ : కె.సురేందర్‌రెడ్డి (మార్కెట్ కార్యదర్శి వలిగొండ), కె.లక్ష్మి (ఆఫీస్ సబార్డినేట్ వలిగొండ)

మైనింగ్‌శాఖ : జె.మధుసూదన్ (టెక్నికల్ అసిస్టెంట్

మైనార్టీ సంక్షేమం : ఎస్. కె, సుభాని (సీ. అసిస్టెంట్)

మునిసిపల్ శాఖ : ఆర్.రాజీవ్‌రెడ్డి (ఏఈ), డి.తిరుమలేష్ (జేఏవో), డి.శ్రీనివాస్ (శానిటరీ ఇన్‌స్పెక్టర్), ఎండీ.రయాస్, ఎస్.రమేష్ (బిల్ కలెక్టర్), జయమ్మ (స్వీపర్)

పంచాయతీ శాఖ : బి.శ్రీకాంత్‌రెడ్డి (ఈవో పోచంపల్లి), ఎల్‌వీ.వెంకటరమణ (పంచాయతీ కార్యదర్శి రహీంఖాన్‌పేట), జి.శంకర్ (పంచాయతీ కార్యదర్శి దోడ్డప్పగూడెం)

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ : టి.రాజేందర్‌రెడ్డి (డీఈఈ భువనగిరి), హబీబ్‌ఉర్ రహమాన్ (ఏఈఈ, యాదగిరిగుట్ట), బి.వెంకటేశ్వర్‌రెడ్డి, (ఏఈఈ పోచంపల్లి), ఎం.రాము (ఆఫీస్ సబార్డినేట్)

పౌర సంబంధాల శాఖ : వి.నర్సింహులు ఏవీ సూపర్‌వైజర్

రిజిస్ట్రేషన్ శాఖ : అనంతారం విటల్‌గౌడ్ (సబ్ రిజిస్ట్రార్ చౌటుప్పల్), ఎల్.హరిసింగ్ (జూ.అసిస్టెంట్, భువనగిరి), ఎం.ప్రకాష్ (ఆఫీస్ సబార్డినేట్, భువనగిరి)

ఆర్‌డబ్లూఎస్, మిషన్ భగీరథ : ఎ.దశరథరెడ్డి (అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్), బి.హరీష్ (ఏఈఈ పోచంపల్లి), సీహెచ్.వెంకటేష్ (ఏఈఈ, మోత్కూరు), కె.శివకుమార్ (సీ.అ), ఎం.సుదర్శన్ (ఆఫీస్ సబార్డినేట్),

ఎస్సీ అభివృద్ధి శాఖ : డి.మార్తమ్మ (హెచ్‌డబ్ల్యూవో భువనగిరి), క్రాంతికుమార్ (జూ.అ, టైపిస్ట్), కె.సురేష్ (ఆఫీస్ సబార్డినేట్)

ఎస్సీ కార్పొరేషన్ : మల్లికార్జునచారి (ఆఫీస్ సబార్డినేట్)

యాదగిరిగుట్ట దేవస్థానం : ఆకునూరి చంద్రశేఖర్ (సహాయ కార్యనిర్వహణాధికారి), ఎస్.గోపాల్ (సూపరింటెండెంట్)

సర్వే ల్యాండ్ రికార్డ్స్ : కె.వెంకన్న (సర్వేయర్), జె.ఈశ్వర్ (సీ. అసిస్టెంట్), కె.యాదయ్య (చైన్‌మెన్)

సాంఘిక సంక్షేమ విద్యాసంస్థ : కె.నిర్మల (ప్రిన్సిపాల్ అడ్డగూడూరు), బీఎల్ఎన్‌చారి (జూనియర్ లెక్చరర్ రాజాపేట), వై.బస్వయ్య (పీజీటీ, రాజాపేట)

రవాణా శాఖ : ఎం.విష్ణుదీపక్‌రెడ్డి (ఎఎంవీఐ), ఎం.శ్రీకాంత్ (ఏఎంవీఐ)

ట్రెజరీ శాఖ : జె.నరేందర్ (ఎస్‌టీవో రామన్నపేట), ఎండీ.ఖదీర్ (సీనియర్ అకౌంటెంట్ ఆలేరు), ఏ.రఘుపతి (ఆఫీస్ సబార్డినేట్ చౌటుప్పల్)

గిరిజన సంక్షేమం : ఎండీ.అతీక్ అహ్మద్ (ఏవో), జి.రాధిక (హెచ్‌డబ్లూవో)

విద్యుత్ శాఖ : బి.శౌరయ్య (ఏడీఈ బీబీనగర్), పి.వాసు (జేఏవో ఆలేరు), ఎస్.వీరాంజనేయులు (ఏఈఈ, చౌటుప్పల్)

పశుసంవర్ధక శాఖ : డాక్టర్ వై.శిరీష (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పులిగిల్ల), డాక్టర్ పి.అశోక్ (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ అడ్డగూడూరు), డాక్టర్ ఆర్.రామచంద్రారెడ్డి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోచంపల్లి), సీహెచ్.ప్రవీణ్ కుమార్ (జేవీవో, ఆర్రూర్), డి.అనిత (సీ.అసిస్టెంట్), ఎస్.వనిత (జూ. అసిస్టెంట్), అల్లావుద్దీన్ సిద్ధిఖీ (ఆఫీస్ సబార్డినేట్)

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ : ఆర్.రాజేశ్వరి (శిశు సంక్షేమ జిల్లా ఇన్‌చార్జి, ఎం.వెంకన్న (లీగల్ కమ్ ప్రొహిబేషన్ అధికారి), ఎం.నాగమణి (సూపర్‌వైజర్ రామన్నపేట), పి.మంజుల (అంగన్‌వాడీ టీచర్ మునిపంపుల), ఎస్. సుగుణమ్మ (అంగన్‌వాడీ హెల్పర్ అల్లందేవీచెరువు)

జిల్లా పరిషత్ : కె.వెంకట నర్సయ్య (ఎంపీడీవో మోత్కూరు), కె.జానకిరెడ్డి (ఎంపీడీవో, రామన్నపేట), పి.జ్ఞాన ప్రకాష్‌రావు (పర్యవేక్షకులు ఆత్మకూర్), ఎ.హరిశివకుమార్ (సీ.అసి. భువనగిరి), ఎన్.కమలాకర్‌రావు (సీ.అసిస్టెంట్ చౌటుప్పల్)

జిల్లా లీడ్‌బ్యాంక్ : కె.రేణుశ్రీ (చీఫ్ మేనేజర్ కెనరా బ్యాంక్ పోచంపల్లి), వీవీఆర్ ప్రసాదరావు (మేనేజర్, ఎన్‌సీసీబీ, బీబీనగర్), ఈ.సత్యనారాయణ (ఏపీజీవీబీ, బీబీనగర్), సీహెచ్.అరుణ (ఆంధ్రాబ్యాంక్ ఆలేరు), ముప్వ శోభారాణి (ఎస్‌బీఐ మేనేజర్ తుర్కపల్లి)

స్వచ్ఛంద సంస్థలు : సుర్వంగ శివలింగం (యాత్రా ఎన్‌జీవో యాదగిరిగుట్ట), టి.యాదగిరిగౌడ్ (సామాజిక కార్యకర్త, పీపల్‌పహాడ్ పోచంపల్లి)

రాష్ట్రంలో దొరల పాలన : భిక్షమయ్యగౌడ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భిక్షమయ్యగౌడ్

యాదాద్రి రూరల్ : రాష్ట్రంలో దొరల పాలన సాగుతోందని డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. గుట్టలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోరిక మేరకు ఏఐసీసీ అధ్యక్షురాలు తెలంగా ణ రా ష్ట్రం ఇస్తే దాన్ని సొమ్ము చేసుకున్న కేసీఆర్ ప్రశ్నించే వారిని అరెస్టులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం దారుణమని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజే అ న్యాయంగా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం దారుణమని ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల ఆశలను అడియాసలు చేసిన ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. అంతకుముందు స్థానిక కాంగ్రెస్ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఆవిష్కరించారు. సమావేశంలో మండల, పట్టణ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, గుండ్లపల్లి భరత్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కలకుంట్ల బాలనర్సయ్య, గుడ్ల వరలక్ష్మి, నాయకులు గుండ్లపల్లి నర్సింహగౌడ్, వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌గౌడ్, జీవన్‌రెడ్డి, సుడుగు శ్రీనివాస్‌రెడ్డి, మిట్ట రాంచందర్, శేఖర్, ఎం.బాలయ్య, నాగయ్య పాల్గొన్నారు.



మృతుడి బంధువులకు నచ్చచెబుతున్న అధికారులు

న్యాయం చేయాలని మృతదేహంతో ధర్నా

రాజాపేట : మండలంలోని నెమిల గ్రామంలో సోమవారం రాత్రి ప్రమాదానికి గురై మృతిచెందిన ఇంజ రాములు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మృతదేహంతో య జమాని ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. మోతె భద్రయ్య ఇంటి నిర్మాణం చేస్తుండగా చల్లూరు గ్రా మానికి చెందిన ఇంజ రాములు సెంట్రింగ్ పనులు నిర్వహిస్తూ ప్రమాదానికి గురయ్యాడు. దీంతో మృ తుడి కుటుంబస భ్యులు ఆందోళన చేపట్టారు. మృ తుడి కుటుంబాన్ని ఆదుకుంటామని విద్యుత్ అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

యాదాద్రి రూరల్ : వైటీడీఏ అభివృద్ధిలో భాగంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుట్టలో మంగళవారం నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ వామపక్షాలు, ప్రజా సంఘాలను దూషిస్తూ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముం దు ఇచ్చిన హామీలను విస్మరించిన వారికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యుడు కొండమడుగు నర్సింహ, డివిజన్ కార్యదర్శి మంగ నర్సింహులు, మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, నాయకులు ఎస్‌కె.ఉస్మాన్‌షరీఫ్, కాలె స్వామి, సుబ్బూరు సత్యనారాయణ, కానుగంటి రాంచందర్, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తట్టుకునేలా...

విద్యార్థులకు ఎంఆర్ టీకా



- ఉచితంగా ఇవ్వనున్న కేంద్ర ప్రభుత్వం
- 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు చిన్నారులందరికీ..
- ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ
- రేపు లాంఛనంగా ప్రారంభం
- వచ్చే నెల 23 వరకు ముమ్మరంగా కార్యక్రమం
- వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

(నల్లగొండ అర్బన్, సూర్యాపేట కలెక్టరేట్, యాదాద్రి) సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుంది. ఆరోగ్యకర దేశాన్ని తీర్చిదిద్దాలంటే భావిభారత పౌరులైన చిన్నారులను ప్రాణాంతక అంటువ్యాధుల నుంచి కాపాడాలి. అందులో భాగంగా చిన్నారులకు తట్టు వ్యాధి సోకకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైద్య పరిభాషలో మీజిల్స్ రూబెల్లాగా వ్యవహరించే ప్రాణాంతకమైన ఈ వ్యాధి నుంచి కాపాడేందుకు యూనిసెఫ్, డబ్ల్యూహెచ్‌వో నూతనంగా రూపొందించిన రూబెల్లా(ఎంఆర్) టీకాను చిన్నారులకు ఉచితంగా ఇవ్వనుంది. తొలి విడతగా దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రయోగాత్మకంగా ఈ టీకా వేయగా సత్ఫలితాలు రావడంతో రెండో విడత మరో ఐదు రాష్ట్రాలను ఎంపిక చేశారు. రెండో ఎంపికైన మన రాష్ట్రంలో ఈ నెల 17న గురువారం ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. కాగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఒకసారి ఈ టీకా వేస్తే జీవితంలో రూబెల్లా వ్యాధి దరిచేరదు. ఇప్పటి వరకు ఇచ్చిన టీకాలతో సంబంధం లేకుండా ఎంఆర్ టీకా ఇప్పించవచ్చు.

రూబెల్లా ఎలా సోకుతుందంటే..

రూబెల్లా ప్రాణాంతకమైన అంటు వ్యాధి. ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. వ్యాధి సోకిన వ్యక్తి తుమ్మినపుడు, దగ్గినపుడు ఇతరులకు సంక్రమిస్తుంది. ఈ వ్యాధి సోకడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గి ఇతర వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. చిన్నపిల్లలకు రూబెల్లా వ్యాధి అధికంగా వస్తుంది. ఈ వ్యాధి బారిన పడి చాలా మంది చిన్నారులు మృత్యువాత పడుతున్నారు. ఒకసారి రూబెల్లా టీకా వేస్తే జీవితంలో తిరిగి ఈ వ్యాధి వచ్చే అవకాశం లేదు. ఒకవేళ గర్భిణికి వ్యాధి సోకితే కడుపులోనే పిండం చనిపోయే అవకాశం ఉండటమే గాక పుట్టే పిల్లలకు అంగ వైకల్యం సోకుతుంది. ఈ వ్యాధి నాడీ మండల వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీంతో బుద్ధి మాంద్యం, కంటిచూపు మందగిస్తుంది.

ఉమ్మడి జిల్లాలో 8,53,755 మంది చిన్నారులు

రూబెల్లా టీకా 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ వేస్తారు. ఈ టీకా వల్ల ఎలాంటి దుష్పరిణామాలు ఉండవు. ఒక్కసారి టీకా వేయిస్తే జీవిత కాలంలో వ్యాధి దరిచేరదు. నల్లగొండ జిల్లాలో 4,44,860 మంది చిన్నారులకు ఈ టీకాను వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట జిల్లాలో 2,56,034 మంది చిన్నారులకు, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 1,52,861 మందికి, మొత్తం ఉమ్మడి జిల్లాలో 8,53,755 మందికి టీకాలు వేయనున్నారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు రూబెల్లా టీకాలు ఇస్తారు. కార్యక్రమం ప్రారంభమైన మొదటి రెండు వారాలు అన్ని పాఠశాలల్లో, మూడో వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేస్తారు. నాలుగో వారం మారుమూల ప్రాంతాలు, ఊరి బయట నివసించే సంచార జాతుల వారిని గుర్తించి టీకా వేస్తారు. ఐదో వారం నాలుగు వారాల కార్యక్రమంలో టీకా వేయించుకోని వారిని గుర్తించి అందరికీ టీకాలు వేస్తారు.

వైద్య ఆరోగ్య శాఖ ముమ్మర ఏర్పాట్లు

రూబెల్లా టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ముమ్మర ఏర్పాట్లు చేసింది. విద్యాశాఖ, ఐసీడీఎస్, ఇతర శాఖల సమన్వయంతో టీకాల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. నల్లగొండ జిల్లాలో 32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 257 ఉప కేంద్రాలు, 2,061 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, 2,093 అంగన్‌వాడీ కేంద్రాల్లో రూబెల్లా టీకాలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. దీనికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు. 515 మంది ఏఎన్ఎంలు టీకాలు వేసేందుకు శిక్షణ పొంది సిద్ధంగా ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 22 పీహెచ్‌సీలు, మూడు అర్బన్ హెల్త్‌సెంటర్లు, రెండు ఏరియా ఆస్పత్రులు, 171 సబ్ సెంటర్లలో టీకా వేసేందుకు ఏర్పాట్లు చేశారు. 1277 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 1209 అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేయనున్నారు. యాదాద్రి-భువనగిరి జిల్లాలోని 18 పీహెచ్‌సీలు, 3 కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లు, ఒక ఏరియా ఆస్పత్రి, 129 సబ్ సెంటర్లలో టీకా వేసేందుకు ఏర్పాట్లు చేశారు. 1006 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 864 అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధుల సహకారంతో ఇతర శాఖల సమన్వయంతో టీకా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు.

రూబెల్లా లక్షణాలు



- వ్యాధి సోకిన పిల్లలకు చర్మం కంది పోవడం లేదా ఎరుపు రంగులోకి మారుతుంది.
- చర్మంపై బొబ్బలు రావడం, తీవ్రమైన జ్వరం, వాంతులు, విరేచనాలు అవుతాయి.
- శరీరం నీరసిస్తుంది.
- కళ్ల ఎర్రబారి నీరు కారుతుంది.
- ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. లేదంటే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుంది.

ప్రణాళికాబద్ధంగా...

రూబెల్లా టీకాను అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో వేస్తారు. ప్రణాళికాబద్ధంగా ప్రతి విద్యాసంస్థకు ఒక రోజు టీకా వేసే తేదీని ముందుగానే ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లేదా ప్రిన్సిపాల్‌కు తెలియజేస్తారు. నిర్దేశించిన తేదీ ప్రకారం విద్యాసంస్థకు అందులో చదివే విద్యార్థులందరూ హాజరయ్యేలా వారు చూడాలి. ప్రతి ఒక్కరికీ విధిగా రూబెల్లా టీకా వేయించేలా వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలకు టీకా వేయించేందుకు ముందుకు పంపాలి.

పిల్లలందరికీ విధిగా టీకా వేయించాలి



రూబెల్లా టీకాను వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితోపాటు విద్యాశాఖ, ఐసీడీఎస్, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ టీకా చిన్నారులకు ఒక వరం. రూబెల్లా టీకాను నిర్దేశించిన వయసు పిల్లలందరికీ తల్లిదండ్రులు విధిగా వేయించాలి. ఈ టీకా ఒకసారి వేస్తే జీవితంలో వ్యాధి రాదు. ముఖ్యంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి.

- ఎబి.నరేంద్ర, జిల్లా శిశు ఆరోగ్య టీకాల అధికారి, నల్లగొండ

మూడో అర్చకుడిపై విచారణకు రంగం



దేవరకొండలో అక్షరాభ్యాసం చేయిస్తున్న బాసర పురోహితులు (ఫైల్)

- బాసర విగ్రహ వివాదంపై దేవరకొండలో చర్చ

దేవరకొండ: దేవరకొండలో జరిగిన అక్షరాభ్యాసంలో పాల్గొన్న బాసర సరస్వతీ ఆలయానికి చెందిన మూడో అర్చకుడిపై విచారణకు రంగం సిద్ధమైంది. జూలై 28న దేవరకొండలోని ప్రైవేట్ పాఠశాలలో జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమానికి బాసర దేవాలయానికి చెందిన ముగ్గురు పండితులు హాజరయ్యారని 'ఆంధ్రజ్యోతి' మంగళవారం వెలుగులోకి తెచ్చింది. దీంతో పోలీసు, దేవదాయశాఖ అధికారులు ఆ కోణంలో దేవరకొండకు వచ్చి ప్రైవేట్ పాఠశాలలో విచారణ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. సరస్వతి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆగమశాస్త్రానికి విరుద్ధంగా ప్రధాన అర్చకులు తీసుకువచ్చారన్న విషయం వెలుగులోకిరావడంతో దేవదాయశాఖ అధికారులు ఇప్పటికే ప్రధాన అర్చకుడు సంజీవ్‌కుమార్, ప్రణవ్‌శర్మలను సస్పెండ్‌చేశారు. కాగా మూడో అర్చకుడు కూడా అక్షరభ్యాస కార్యక్రమానికి హాజరయ్యారనే విషయం వెలుగులోకి తేవడంతో ఆయనపైనా చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది. దేవరకొండ అక్షరభ్యాస కార్యక్రమానికి ఎంతమంది పూజారులు హాజరయ్యారు, అందుకుగల కారణాలను పూర్తిస్థాయిలో విచారించేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. బాసర అమ్మవారి ఉత్సవ విగ్రహం దేవరకొండకు తరలింపు అంశం రోజుకో మలుపు తిరుగుతుండడంతో దేవరకొండ ప్రాంతంలో చర్చనీయాంశమైంది. అందుకు ప్రోత్సహించిన అధికారులు, అధికార పార్టీ నాయకులు సైతం ఆందోళన చెందుతున్నారు.

రిజర్వాయర్ పనులను అడ్డుకున్న రైతులు



ఎక్స్‌కవేటర్ల ఎదుట కూర్చొని పనులను అడ్డుకున్న రైతులు


చింతపల్లి: డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చింతపల్లి రిజర్వాయర్ వద్ద చేపట్టిన కట్ట పనులను రైతులు మంగళవారం అడ్డుకున్నారు. నసర్లపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాల సరిహద్దున అధికారులు ఎక్స్‌కవేటర్ల సహాయంతో కట్ట పనులు నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న రిజర్వాయర్ కింద భూములు కోల్పోయే రైతులు అక్కడికి చేరుకొని వెళ్లి పనులను అడ్డుకున్నారు. ఎక్స్‌కవేటర్ల ఎదుట కూర్చొని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న రిజర్వాయర్ ఈఈ రమేష్‌కుమార్, తహసీల్దార్ ఎం.దేవదాస్‌లు అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పారు. రైతులకు నష్టపరిహారం ఇస్తామని పనులకు అడ్డు తగలవద్దని కోరారు. ఎకరానికి రూ.10 లక్షలు నష్టపరిహారం ఇచ్చేంత వరకు పనులు అడ్డుకుంటామని రైతులు ససేమిరా అనడంతో ఫోన్‌లో కలెక్టర్‌తో మాట్లాడిస్తామని అధికారులు చెప్పినప్పటికీ వారు అంగీకరించలేదు. చేసేదేమిలేక ఎక్స్‌కవేటర్లను అధికారులు వెనక్కు పంపారు. తగిన నష్టపరిహారం ఇచ్చేంతవరకు రిజర్వాయర్ పనులు జరగనిచ్చేది లేదని రైతులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో భైకాని రాములు, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, వెంకటయ్య, అంజయ్య, వెంకట్‌రెడ్డి, కృష్ణ, చిన్న మల్లయ్య, నర్సింహ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.40 (అడుగులు) (115.94 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 554 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 663 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 663 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 778.90 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 637.30 అడుగులు
ఇన్‌ఫ్లో : 780 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.45 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 10000 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20.2 అడుగులుగా నమోదైంది.

అన్నదాతకు ఆదరువు

- సీఎంతో మాట్లాడేందుకు 100 మంది రైతుల ఎంపిక
- పంట పెట్టుబడి పథకంపై నేరుగా రైతులతో చర్చించనున్న కేసీఆర్
- ఆ తర్వాత అమలు కోసం మార్గదర్శకాల జారీ

(సంస్థాన్‌నారాయణపురం)



అందరికీ అన్నం పెట్టే రైతులు పంటల సాగుకు పెట్టుబడులు దొరక్క బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో చాలా మంది పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారుల వద్ద ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో అన్నదాతలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కొనుగోలుకు అవసరమయ్యే ఖర్చులను ఎకరాకు పంటకు రూ.4వేల చొప్పున చెల్లించేందుకు ముందుకొచ్చింది. ఇందుకోసం ఇప్పటికే సమగ్ర సర్వే ఆధారంగా రైతులు సాగు భూమి వివరాలను సేకరించిన ప్రభుత్వం వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తోంది. ఈ పథకం అమలుతో రైతులతో నేరుగా మాట్లాడాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇందుకు గాను సీఎంతో మాట్లాడేందుకు జిల్లాలో ఇప్పటికే వంద మంది రైతులను వ్యవసాయశాఖ రైతులు ఎంపిక చేశారు.

వ్యవసాయమే ప్రజలకు జీవనాధారం

జిల్లాలో 334 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 62,589మంది రైతులు ఉన్నారు. ఇందులో 43,994 మంది పురుషులు, 18,594 మంది స్త్రీలు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,59,549 హెక్టార్ల భూమి ఉంది. ఇందులో 1,21,203 హెక్టార్ల సాగు విస్తీర్ణం ఉంది. 1,02,288 హెక్టార్లలో పంటలు సాగవుతున్నాయి. ఖరీఫ్, రబీ సీజన్లలో ప్రధానంగా వరి, పత్తి, కంది లాంటి పంటలు సాగు చేస్తుంటారు. వీరందరికీ ఖరీఫ్‌లో ఎకరాకు రూ.4వేలు, రబీలో ఎకరాకు రూ.4వేలు పంట పెట్టుబడి కోసం ప్రభుత్వం అందించనుంది. క్షేత్ర స్థాయిలో పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులతో చర్చించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో వ్యవసాయ అధికారులు గ్రామ, మండల స్థాయిలో తోటి రైతులకు సహకరిస్తూ వ్యవసాయంపై మంచి పట్టు ఉన్న వారిని ప్రతి మండలానికి 8 నుంచి 10 మంది చొప్పున ఎంపిక చేశారు. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాల ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం పథకం మార్గదర్శకాలను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

రిసోర్స్ పర్సన్ల నియామకం

పంటల వారీగా పంట కాలనీలను విభజించి గ్రామ కమిటీ, మండల కమిటీ, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీలో రైతులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, విశ్రాంత వ్యవసాయ అధికారులను నియమించనున్నారు. ఈ కమిటీలో వారిని రిసోర్స్ పర్సన్‌గా ఏర్పాటుచేసి వారి ద్వారా రూ.8వేల పెట్టుబడి అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. వీరు క్షేత్రస్థాయిలో రైతులు ఏటా ఖరీఫ్, రబీ సీజన్‌లో ఎన్ని పంటలు పండిస్తున్నారో పరిశీలిస్తారు. తర్వాత రైతుల ఖాతాలో పెట్టుబడి డబ్బులు జమ చేస్తారు. ఈ పథకం అమలు పక్కాగా జరిగితే జిల్లాలో అన్నదాతలకు ఎంతో ఊరట కలగనుంది. పెట్టుబడికి వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే దుస్థితి నుంచి విముక్తి లభించనుంది.

100 మంది రైతులను ఎంపిక చేశాం

- హరినాథ్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి

పెట్టుబడి సాయానికి సంబంధించి ముఖ్యమంత్రితో చర్చించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా నుంచి 100 మంది రైతులను గుర్తించాం. గుర్తించిన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించాం. వీరు త్వరలో ముఖ్యమంత్రితో జరిగే చర్చల్లో పాల్గొననున్నారు.



స్వామి నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పూజారులు



దర్శన క్యూలైన్లలో వేచివున్న భక్తులు

యాదాద్రిలో కొనసాగిన భక్తుల రద్దీ

- క్షేత్రపాలకుడికి శాస్త్రోక్తంగా ఆకుపూజ
- స్వామి సేవలో జెన్‌కో డైరెక్టర్ కేఆర్‌కే రెడ్డి
- నిత్య ఆదాయం రూ.16.04లక్షలు

యాదాద్రి టౌన్ : యాదాద్రి క్షేత్రంలో పవిత్ర శ్రావణమాసం, వరుస సెలవులు రావడంతో మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. స్వామి దర్శనాలు.. మొక్కుపూజల నిర్వహణకు క్యూలైన్లలో బారులు తీరారు. ధర్మదర్శనాలలో 2 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తుల సంచారంతో ఆలయ మండపాలు, తిరువీధుల్లో సందడి వాతావరణం నెలకొంది. దర్శనానంతరం స్వామివారి ప్రసాదాల విక్రయశాల వద్ద క్యూలైన్లలో వేచివుండి ప్రసాదాలను కొనుగోలు చేశారు. మంగళవారంమైనా భక్తులు అధిక సంఖ్యలో వ్రతపూజుల చేపట్టారు. సుమారు 224 మంది దంపతులు సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా పాతగుట్ట ఆలయంలోనూ భక్తుల రద్దీ కొనసాగింది. ప్రధానాలయంలోని స్వయంభువులను దర్శించుకుని ఆర్జిత సేవత్సోవాలలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

ఆంజనేయుడికి శాస్త్రోక్తంగా ఆకుపూజ

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకుపూజ, స్వామికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. కొండపైన పుష్కరిణి వద్దనున్న ఆంజనేయస్వామిని వేద మంత్రాలు, పంచామృతాలతో అభిషేకించారు. సింధూరం, వివిధ పూల మాలలతో అలంకరించి తమలపాకులతో సహస్రనామార్చనలు జరిపారు. వడపప్పు, పానకం, బూరెలు, అరటిపండ్లు నివేదన చేసి భక్తులకు పంచిపెట్టారు. అదేవిధంగా ప్రధానాలయంలోని స్వయంభూమూర్తులను, బాలాలయ కవచమూర్తులను ఆరాధించారు. నిజాభిషేకం, తులసి అర్చనలు చేసి హోమ పూజలు చేపట్టారు. అనంతరం ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి నిత్య కల్యాణోత్సవాన్ని ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. అనుబంధ శివాలయంలో ముక్కంటికి స్మార్త పద్ధతిలో ఆరాధనలు కొనసాగాయి. ఆలయ వ్రతత మండపంలో సత్యదేవుడిని కొలుస్తూ భక్తులు వ్రతపూజలు జరిపారు.

స్వామి సేవలో జెన్‌కో డైరెక్టర్ కేఆర్‌కే రెడ్డి

స్వామిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర జెన్‌కో డైరెక్టర్ కేఆర్‌కే రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఆలయ బాలాలయంలోని కవచమూర్తుల వద్ద అష్టోత్తరపూజలు చేపట్టారు. ఆలయ మండపంలో అర్చకులు ఆయనకు స్వామి ఆశీస్సులు అందజేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు గజ్వేల్ రఘు, రాజన్‌బాబు, సిబ్బంది శ్రీకాంత్, నర్సింగ్, శ్రీనివాస్ ఉన్నారు.

నిత్య ఆదాయం రూ.16.04 లక్షలు

స్వామికి మంగళవారం భక్తుల నుంచి రూ.16,04,356 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.1,16,974, ప్రత్యేక దర్శనాల ద్వారా 4,66,350, వ్రత పూజల ద్వారా 1,12,000, కల్యాణకట్ట ద్వారా 36,000, గదుల విచారణశాఖ ద్వారా 77,350, ప్రసాదాల విక్రయం ద్వారా 5,91,920, శాశ్వతపూజల ద్వారా రూ.6,000 వచ్చినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

భక్తుల సౌకర్యాలపై దృష్టి పెట్టాలి : ఈవో గీతారెడ్డి

కొండపైన అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో స్వామి దర్శనాల కోసం విచ్చేసే భక్తులకు కల్పించే సౌకర్యాలపై దేవస్థాన సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని దేవస్థాన ఈవో గీతారెడ్డి అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేవస్థాన ప్రధాన కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు వేదమంత్రాలతో దేవస్థాన అర్చకులు వేడుకలను సంప్రదాయరీతిలో ప్రారంభించారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా దేవస్థానంలో ఉత్తమంగా విధులు నిర్వర్తించిన సీనియర్ అసిస్టెంట్ కృష్ణస్వామి, జూనియర్ అసిస్టెంట్ బి.శంకర్‌లను ఈవో గీతారెడ్డి ఘనంగా సన్మానించారు. దేవస్థానం నిర్వహిస్తున్న సంస్కృత విద్యాపీఠం విద్యార్థులకు ఆలయ ఉద్యోగి మేడి శివకుమార్ ఆర్థిక సాయం అందజేశారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఈవో గీత, చైర్మన్ నరసింహమూర్తి

కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈవోలు ఆకునూరి చంద్రశేఖర్, దోర్బల భాస్కరశర్మ, రామ్మోహన్, సిబ్బంది, సంస్కృత విద్యాపీఠం విద్యార్థులు, ఎస్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 5,7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ




సంస్థా×, పోచంపల్లిలో...

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



పోచంపల్లి సామిరామానందతీర్థ గ్రామీణ సంస్థలో జెండావందనం చేస్తున్న డైరెక్టర్ కిషోర్‌రెడ్డి తదితరులు

చౌటుప్పల్ టౌన్ : చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కేంద్రంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలలో జాతీయ పతాకాలను ఎగురవేశారు. మువ్వెన్నల జెండాలతో విద్యార్థులు ర్యాలీలు నిర్వహిచారు. పాఠశాలలలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విజేతలకు ప్రజాప్రతినిదులు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎస్. సూరజ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ షేక్‌ఆహ్మద్, ఎంపీపీ చిల్కూరి ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, ట్రాన్స్‌కో డీఇ మురళీదర్‌రెడ్డి, పోలీస్ సీఐ నవీన్‌కుమార్, సర్పంచ్ బొంగు లావణ్య, వ్యవసాయాధికారి చల్లా అనురాధారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ హన్నూబాయి, సీపీఎం మునుగోడు ఇంచార్జీ చింతల భూపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతల వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారులు



వలిగొండలో...

డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ సుభాషిణి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాధారాణి, సింగిల్‌విండో చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ దాచపల్లి ప్రకాష్ గుప్త, ట్రాఫిక్ ఎస్ఐ మధుసూదన్, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ ఎన్.శ్రీనివాస్, రాజీవ్ ట్రస్ట్ వైస్ చైర్మన్ బీమిడి ముత్యంరెడ్డి, చేనేతసంఘం అధ్యక్షుడు కె.బిక్షపతి, వర్తక సంఘం అధ్యక్షుడు డిల్లీ శంకర్‌రెడ్డి, గుండు మల్లయ్యగౌడ్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గోశిక బాల నర్సింహ్మా, లైట్ మోటారు అసోసియోషన్ అధ్యక్షుడు టి.శంకర్, బీజేపీ మండలాధ్యక్షుడు డి.బిక్షమాచారి, షాధీఖాన చైర్మన్ రహీం, ఆల్‌స్టార్ యూత్ కార్యదర్శి ఖాసీమ్‌లు తమతమ కార్యాలయాల ఎదుట జాతీయపతాకాలను ఎగురవేశారు.

భూదాన్‌పోచంపల్లి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోచంపల్లి మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, వాడవాడల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండల కేంద్రంలోని పాఠశాలల విద్యార్థులు జాతీయనాయకుల వేషధారణ, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. తహసీల్దార్ వై.అశోక్‌రెడ్డి, ఎంపీపీ సార సరస్వతీగౌడ్, స్వామిరామానందతీర్థ గ్రామీణసంస్థ డైరెక్టర్ ఎన్.కిషోర్‌రెడ్డి, పీహెచ్‌సీ డాక్టర్ విమలాదేవి, పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి, అర్బన్‌బ్యాంకు చిట్టిపోలు శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, సర్పంచ్ తడక లతా, ఉపసర్పంచ్ ఎన్నం శివకుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు నోముల మాధవరెడ్డి, చేనేత సహకార సంఘం చైర్మన్ భారత వాసుదేవ్, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు నోముల మాధవరెడ్డి, గుణిగంటి మల్లేష్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో తడ్క వెంకటేష్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద పాటి సుధాకర్‌రెడ్డి, గుండు మధు, జేఏసీ కార్యాలయంలో ఎంపీటీసీ కర్నాటి రవీందర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మర్రి బుచ్చిరెడ్డిలు జాతీయ జెండాలు ఎగురవేశారు.

సంస్థాన్‌నారాయణపురం: సంస్థాన్‌నారాయణపురం మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్, ఎంపీపీ వాంకుడోతు బుజ్జి, ఎస్ఐ మల్లేశ్వరి, సింగిల్‌విండో చైర్మన్ గడ్డం మురళీధర్‌రెడ్డి, సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, ఎంఈవో వెంకటేశ్వర్లు, గ్రంథాలయ ఇన్‌చార్జీ గంగాపురం శ్రీరాములు, వైద్యాధికారి డాక్టర్ మోహనయ్య, ఏవో మల్లారెడ్డి, ఏఈ కోటేశ్వర్‌రావు, టీఆర్‌ఎస్ నాయకుడు, జడ్పీటీసీ బొల్లశివ శంకర్, కాంగ్రెస్‌నాయకుడు నయీంషరీఫ్, టీడీపీ నాయకుడు కుందారపు యాదయ్యలు తమతమ కార్యాల యాల వద్ద జాతీయపతాకాలను ఆవిష్కరించారు. స్వాతం త్రం సిద్ధించి 70సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాహస్ర వేదిక సేవాసమితి ఆధ్వర్యంలో 70 మీటర్ల భారీ జాతీయపతాకంతో మండలకేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు.

వలిగొండ: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ భీంపాక యాద య్య, ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు, సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, మార్కెట్ చైర్మన్ మారగోని జంగాలుగౌడ్, ఏవో శోభరాణి, ఏపీఎం జానీ, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డిలు తమతమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, ఎంపీడీవో విజయనాయక్, ఎంపీటీసీ జ్యోతి, పీఆర్ఏఈ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట: రామన్నపేట మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ జి.లక్ష్మి, జూనియర్ సివిల్‌జడ్జీ ప్రమీలజేన్, ఎంపీపీ కక్కిరేణి ఎల్లమ్మ విజయ్‌కుమార్, సబ్‌ట్రెజరీ నరేందర్, ప్రభుత్వ డిగ్రీ,జూనియర్ కళాశాలల్లో భానుప్రసాద్, లక్ష్మారెడ్డి, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్‌లో నాగన్న, సాంఘీక సంక్షేమ కార్యాలయంలో మేరి, ఏడీ నాగిరెడ్డి, ఏఈ జయన్న, సబ్‌రిజిస్ట్రార్ ఫసీయుద్దీన్, సర్పంచ్ మొగులయ్య, ప్రభుత్వ సూపరిండెంట్ డాక్టర్ చిన్నానాయక్, వ్యవసాయశాఖ కార్యాలయంలో వైస్‌చైర్మన్ బందెళ్ల రాములులు తమతమ కార్యాలయాల్లో జాతీయపతాకాలను ఆవిష్కరించారు.



సంస్థా× లో జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ



పోచంపల్లిలో...

మిజిల్స్ రూబెల్లా టీకాను వేయించాలి

సంస్థాన్‌నారాయణపురం: ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు జరిగే మిజిల్స్, రూబెల్లా టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ మోహనయ్య కోరారు. ఈ టీకాలు అన్నిప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఇళ్ల వద్ద వేయనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరు తమ పిల్లలకు విధిగా టీకాలు ఇప్పించాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు

● చౌటుప్పల్ ఆర్డీవో సూరజ్ కుమార్

చౌటుప్పల్ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆర్డీవో ఎస్.సూరజ్‌కుమార్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లాకేంద్రంలో ఉత్తమ ఆర్డీవో అవార్డును సూరజ్‌కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు కల్యాణలక్ష్మి, షాధిముభారక్, కేసీఆర్ కిట్స్ తదితర సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందించడంలో అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.



కలెక్టర్, ఎమ్మెల్యే నుంచి అవార్డు స్వీకరిస్తున్న సూరజ్‌కుమార్

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపణ మహోత్సవం

రామన్నపేట: మండలంలోని మునిపంపుల గ్రామంలో రూ.50లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ఉమామహేశ్వర, గణపతి, అభయాంజనేయ, నవగ్రహాల ఊరేగింపు ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త గుమ్మిరాంరెడ్డి-సరళ దంపతులు, భూదాత దేవిరెడ్డి పవిత్రమ్మ, దేవిరెడ్డి వీరేందర్‌రెడ్డి, వెంగళ్‌రెడ్డి నర్మద, అంజనాదేవి, నిర్మలదేవి, ఎంపీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరచారి, సర్పంచ్ కూనూరు రాములమ్మ, ఉపసర్పంచ్ యాదాసు యాదయ్య, గ్రామపెద్దలు ఎం.పద్మారెడ్డి, జానకిరాములు, జోగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.


అమరవీరుల స్ఫూర్తితో ప్రజాఉద్యమాలు

వలిగొండ: అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వేముల మహేందర్, మండల కార్యదర్శి మద్దెల రాజయ్యలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఎదుల్లగూడెం గ్రామంలో అమరజీవి సీపీఎం మండల నాయకులు గూడూరు సత్తిరెడ్డి వర్థంతిని నిర్వహించారు. స్థూపం వద్ద జెండా ఆవిష్కరణ జరిపి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి, చీరిక శ్రీశైలంరెడ్డి, పల్చం లింగం, కొలను శ్రీనివాస్‌రెడ్డి, వారి కుమారులు ప్రవీణ్‌రెడ్డి, వెంకట్‌నర్సింహారెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి నర్సింహా, కందాడి సత్తిరెడ్డి, చేగూరి నగేష్, బాలశంకర్, యాదిరెడ్డి, కుందాడి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.















మువ్వన్నెల పండుగ




కార్యక్రమాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, జేసీ




జిల్లాల పునర్విభజనతో కొత్తగా ఏర్పడిన చారిత్రక ఆధ్యాత్మిక యాదాద్రి భువనగిరి జిల్లాలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.. జిల్లా కేంద్రంగా ఏర్పడ్డాక భువనగిరి పట్టణంలోని తొలిసారిగా నిర్వహించిన వేడుకలను దేశభక్తి, ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, జిల్లా అధికారులు, వివిధ వర్గాల ప్రజలు పెద్దఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకలల్లో ముఖ్యఅతిథిగా ప్రభుత్వవిప్ గొంగిడి సునీత పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆమె పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వేడుకలకు హాజరైన అతిథులను కలుసుకుని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.




● యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా స్వాతంత్ర సంబురాలు

● జాతీయ పతాకం ఆవిష్కరించిన ప్రభుత్వవిప్ సునీత

● అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు











చౌటుప్పల్‌లో ఆర్డీవో..



సంస్థాన్‌నారాయణపురంలో..



విద్యార్థినుల గ్రామీణ జానపద నృత్య ప్రదర్శన



విద్యార్థుల విన్యాసాలు



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు



విద్యార్థినుల బోనాల పండుగ ప్రదర్శన



ఫొటోలు: గండమల్ల రాజు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.


Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 3 18 5 1 20 15 18
P A R T N E R C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 -4 -1 +1 -2 +1 -3 +1 -4
O B P U K F N B S C B Q P N
15 2 16 21 11 6 14 2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6   6 4 2 1 3 5
C O U S I N   N S O C U I
1 2 3 4 5 6   6 4 2 1 3 5
R E A S O N   N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5   12 1 21 7 8
S M I L E   L A U G H
+1 +2 +3 +4 +5   +1 +2 +3 +4 +5
T O L P J   M C X K M
20 15 12 16 10   13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5   2 9 7
I C E   B I G
-1 -2 -3   -1 -2 -3
H A B   A G D
8 1 2   1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5   3 8 1 9 18
T A B L E   C H A I R
+1 +3 +5 +7+9   +1 +3 +5 +7+9
U D G S N   D K F P A
21 4 7 19 14   4 11 6 16 27
గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: ---------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ------------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటీషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం


కొమ్ము సుందర్‌రాజు

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు			25) డి	34) ఎ	43) ఎ
1) ఎ	9) డి	17) బి	26) డి	35) బి	44) సి
2) సి	10) బి	18) బి	27) సి	36) సి	45) ఎ
3) సి	11) సి	19) డి	28) డి	37) డి	46) బి
4) డి	12) డి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
5) ఎ	13) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) డి
6) బి	14) సి	22) బి	31) సి	40) సి	49) డి
7) సి	15) బి	23) సి	32) ఎ	41) డి	50) ఎ
8) ఎ	16) ఎ	24) ఎ	33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్‌ఎమ్‌ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్‌ఎమ్‌ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

SUPERHIT.. నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25
PVR FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20
INOX M.P. Mall Kachiguda - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10
ASIAN GPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20
ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.30,4.20,7.20,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15
ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25
GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

జగదాంబ - ఘట్‌కేసర్
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
సెలక్ట్ - మచ్చబొల్లారం

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15
PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45
PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR FORUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
INOX ఎ/సి - 10.10,4.05,10.00
BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
ASIAN RADHIKA MOVIEPLEX 10.50,1.35,7.30,10.40
ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35
GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40
SS CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System


మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM
SVC CINEMAS సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి సాయిపూజ - సూరారం
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్

ఈ నెల 18న
బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి ఎ/సి - కూకట్‌పల్లి

వెంకటాద్రి ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జెమిని మయూరి - వరంగల్ | సాయికృష్ణ - కరీంగనగర్ | దేవి ఎ/సి - నిజామాబాద్
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం | శ్రీనివాస - మహబూబ్‌నగర్ | కృష్ణప్రియ ఎ/సి - కోదాడ

మరియు అభిమాన థియేటర్లలో

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.15 | SVC **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20
బిగ్‌సినీమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30
బిగ్‌సినీమాస్ - శామీర్‌పేట్ 10.30PM
Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి1.00,8.00
Cinépolis సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM
TIVOLI టివోలి ఎ/సి -11.00,4.50,7.50
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40
మీరజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
ASIAN - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15
INOX జివికె - బంజారాహిల్స్ 2.00,7.30
INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30
ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 1.45,7.40
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
Cinetown ఎ/సి - మియాపూర్ 2.45,9.30
ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి 70 ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

నిజాంకు పట్టిన గతే కేసీఆర్‌కు పట్టిస్తాం : తమ్మినేని

చౌటుప్పల్ రూరల్ : కమ్యూనిస్టులను విమర్శిస్తే నైజాంకు పట్టిన గతే సీఎం కేసీఆర్‌కు పట్టిస్తామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ధ్వజమెత్తారు. మండలంలోని జైకేసారం గ్రామంలో కామ్రేడ్ తిరందాసు గోపి, కామ్రేడ్ పాలమాకుల అంజయ్యల స్థూపాలను మంగళవారం రాత్రి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ సాయుధ పోరాటం కోసం, నేడు సామాజిక తెలంగాణ కోసం సీపీఎం పోరాడుతుందన్నారు. కేసీఆర్ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని, హామీలు అమలు చేసే వరకు ఎర్రజెండా వెంటాడుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ విధానాలతో వ్యవసాయ రంగం దివాలా తీసిందన్నారు. ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న కోదండరాంను ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. ప్రజలు అనుకున్న తెలంగాణ రాలేదని, దొరల తెలంగాణ రాజ్యమేలుతుందన్నారు. నేడు రాష్ట్రంలో సీపీఎంపై బృహత్తర బాధ్యత ఉందని, ప్రభుత్వ వ్యతిరేక విధానాల పై పోరాడే శక్తి తమకే ఉందన్నారు. నైజాం దొరలపాలన పోయిందని, నేడు మళ్లీ కొత్త దొర కేసీఆర్ రాజ్యమేలుతున్నాడని విమర్శించారు. మార్క్సిజం, సీపీఎం కోసం తిరందాసు గోపి చేసిన సేవలను కొనియాడారు. తిరందాసు గోపి ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పోరాడాలని, అదే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి జహంగీర్ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

త్వరలో నిమ్స్‌లో ఐపీ సేవలు ప్రారంభిస్తాం

బీబీనగర్ : త్వరలోనే నిమ్స్‌లో ఐపీ సేవలు ప్రారంభించబోతున్నామని డైరెక్టర్ మనోహర్ తెలిపారు. బీబీనగర్ నిమ్స్ క్యాంపస్‌లో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నిమ్స్‌లో ఓపీ సేవలు ప్రారంభించనప్పటి నుంచి ప్రజల నుంచి ఆదరణ బాగుందని అయితే ఇన్‌పేషెంట్ విభాగాన్ని సైతం ప్రారంభించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. అందుకు అవసరమైన పనులను తొందరలో పూర్తి చేసి త్వరిత గతిన ఐపీ సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. అయితే కొన్ని సాంకేతికపరమైన ఇబ్బందుల వల్ల కొంత ఆలస్యమవుతుందని అడ్డంకులన్ని తొందరలోనే తొలగిపోయి ఐపీ సేవలు ఇక్కడి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో బీబీనగర్ నిమ్స్ సూపరింటెండెంట్ మహేశ్వర్‌రెడ్డితో పాటు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇలా తగదు..



భువనగిరి పట్టణంలో మంగళవారం నిర్వహించిన అభివృద్ధి పథకాల ప్రదర్శనలో గొర్రెల పంపిణీ లబ్ధిదారుడు తన గొర్రె పొట్టేలును మూడు రంగుల జెండాతో అలంకరించారు. గొర్రెలను ప్రదర్శించడానికి వస్తున్న సందర్భంగా గమనించిన అధికారులు పతాకాన్ని తొలగించి జాతీయ పతాకాన్ని అలంకరణలకు వినియోగించవద్దని లబ్దిదారుడికి హితబోధ చేశారు.

- గంధమల్ల రాజు, ఫోటోగ్రాఫర్

అందరికీ అభివృద్ధి ఫలాలు



- ప్రజలకు చేరువగా... ప్రభుత్వ పాలన
- పాల ఉత్పత్తిలో రాష్ట్రంలో ప్రథమ స్థానం
- 557 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్
- రూ.35 లక్షలతో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు సన్నాహాలు
- 545 ఆవాసాలకు రక్షిత గోదావరి నీటికి రూ.800 కోట్లతో పనులు
- కాళేశ్వరం ప్రాజెక్టుతో జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు సాగునీరు
- స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని రీతిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని... ప్రభుత్వ ఫలాలు ప్రజలందరికి అందించేందుకు కృషి చేస్తోందని.. పారదర్శకంగా.. ప్రజలకు చేరువగా పాలన సాగిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. కలెక్టర్ అనితా రామచంద్రన్, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఉత్తమ సేవా పురస్కారాలను పంపిణీ చేశా రు. అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లు, శకటాల ప్రదర్శనను తిలకించారు. లబ్ధిదారులకు వివిధ పథకాలకు చెందిన రుణాలు, ఆస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో సమిధలైన మహనీయుల స్ఫూర్తితో గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా ముందంజలో ఉందన్నారు. జిల్లాలో రోజుకు 5.75 లక్షల లీటర్ల పాల దిగుబడితో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. గొర్రెల పంపిణీ పథకం కింద 75 శాతం సబ్సిడీపై ఈ ఏడాది 16వేల గొర్రెల యూనిట్ పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. మత్స్యకారుల జీవనోపాధి కోసం ఈ ఏడాది రూ.1.25 కోట్ల వ్యయంతో 1.90 కోట్ల చేప పిల్లలను చెరువుల్లో విడుదల చేయడానికి ప్రణాళికలు తయారు చేసినట్టు తెలిపారు. నేతన్నలకు చేయూత పథకంలో జిల్లాలో 1500 మంది చేనేత కార్మికులను సభ్యులుగా చేర్చినట్టు తెలిపారు. జిల్లాలో కల్యాణ లక్ష్మి పథకంలో 557 మందికి రూ.2.97,00,264, షాదీముబారక్ పథకంలో 39మందికి రూ.22,30,160 ఆర్థికసాయం అందించినట్టు పేర్కొన్నారు. ఒంటరి మహిళలకు ఆర్థిక సాయం కింద జిల్లాలో 2,398 మంది మహిళలకు ప్రతి నెల రూ.23.98 లక్షల అందించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగులకు ఆపదకాలంలో అవసరమైన రక్తం అందుబాటులో ఉంచడానికి రూ.35లక్షల అంచనా వ్యయంతో బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతలను ప్రోత్సహించడానికి చేపట్టిన కేసీఆర్ కిట్ పథకంలో 673 మందికి పంపిణీ చేసినట్టు తెలిపారు. జిల్లాలో ఇంటింటికి తాగునీరు అందించడానికి మిషన్ భగీరథ పథకంలో ఆలేరు, భువనగిరి నియోజవర్గంలోని 545 ఆవాసాలకు రూ.800 కోట్లతో గోదావరి జలాలను విడుదల చేయడానికి పనులు పూర్తయినట్టు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తోందని, కాళేశ్వరం ప్రాజెక్టు కింద 15,16 ప్యాకేజీలకు రూ.38.64కోట్ల వ్యయంతో 1,212 ఎకరాల భూసేకరణ పూర్తిచేసినట్టు తెలిపారు. గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు టెండర్లు పిలిచారని, రూ.2525 కోట్ల అంచనా వ్యయంతో ఈ రెండు రిజర్వాయర్ల ద్వారా జిల్లాలో 2లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. బునాదిగాని కాల్వ, పిలాయిపల్లి కాల్వ, ధర్మారెడ్డి కాల్వ పనుల వెడల్పునకు రూ.285 కోట్లు మంజూరు జరిగిందని, ఈ కాల్వ కింద 60,862 ఎకరాల సాగులోకి వస్తుందన్నారు. జిల్లాలోని 25 గ్రామాల్లో 1270 రెండు పడకల ఇళ్లు మంజూరయ్యాయని, ఆలేరు, భువనగిరి, మునుగోడు నియోజకవర్గాలోని 8 గ్రామాల్లో 400 గృహాలు, భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెంలో 160 గృహాలు ప్రారంభ దశలో ఉన్నట్టుగా చెప్పారు.



స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న నేతలు, అధికారులు

జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య సంబురాలు

జిల్లాల పునర్విభజనతో కొత్తగా ఏర్పడిన చారిత్రక ఆధ్యాత్మిక యాదాద్రి భువనగిరి జిల్లాలో స్వాతంత్ర వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో మొదటిసారిగా వేడుకలను దేశభక్తి, ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, జిల్లా అధికారులు, వివిధ వర్గాల ప్రజలు పెద్దఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వవిప్ గొంగిడి సునీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వేడుకలకు హాజరైన అతిథులను కలుసుకుని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వీ లావణ్య, జేసీ రవినాయక్, డీఆర్‌వో మహేందర్‌రెడ్డి, డీఆర్‌డీవో ఎస్.వెంకట్రావ్, ట్రైనీ ఐఏఎస్ అధికారి ఆలె ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ.. మహిళా సాధికారిత, దేశ సమైక్యతను చాటిచెబుతూ చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జిల్లా కేంద్రం భువనగిరిలో స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన పది పాఠశాలల విద్యార్థులు జానపద నృత్యాలు, నృత్య రూపకాలను ప్రదర్శించారు. రాజాపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, రఘునాథపురం జడ్పీ ఉన్నత పాఠశాల, చౌటుప్పల్ తంగెడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, భువనగిరి ప్రభుత్వ గిరిజన బాలికల అశ్రమ పాఠశాలల విద్యార్థులతో పాటు పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ప్రెసిడెన్సీ, ఇండియా మిషన్, లిటిల్ ఫ్లవర్ పాఠశాలల విద్యార్థి బృందాలు పలు జానపద, సాంఘిక దురాచారాల నిర్మూలనపై ప్రదర్శనలు ఇచ్చారు. దేశభక్తి ప్రబోధిత రూపకాలు ప్రదర్శించారు. తమ సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులకు కలెక్టర్ అనితా రామచంద్రన్, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డితదితర అధికారులు మొమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కవి, రచయిత డాక్టర్ పోరెడ్డి రంగయ్య వాఖ్యాతగా వ్యవహరించారు.

ప్రభుత్వ పథకాలతో శకటాల ప్రదర్శన

జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటాల ప్రదర్శనలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై శకటం ప్రదర్శించారు. జిల్లాలో అమలు జరుగుతున్న పింఛన్లు, ఉపాధి హామీ, మహిళా సంఘాలకు రుణాల వంటి పథకాలను వివరిస్తూ డీఆర్‌డీవో శకటం ప్రదర్శన సాగింది. హరితహారం కార్యక్రమాన్ని వివరిస్తూ అటవీ శాఖ, చేనేత కార్మికులకు అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ చేనేత, జౌళిశాఖ, సీసీ కెమెరాల ఏర్పాటును వివరిస్తూ పోలీస్ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ, అగ్నిమాపక శాఖ, సమగ్ర రైతు సర్వేను వివరిస్తూ వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ శకటాలను ఈ వేడుకల్లో ప్రదర్శించారు. ఈ శకట ప్రదర్శనలో మొదటి బహుమతి డీఆర్‌డీఏ శకటం, రెండో బహుమతి జౌళిశాఖ శకటానికి, ఆర్‌డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ శకటానికి మూడో బహుమతి ప్రకటించారు.



మొదటి బహుమతి పొందిన డీఆర్‌డీఏ శకటం



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



వ్యవసాయ శాఖ శకటం

మత రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలి

- తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత, ప్రముఖ కవి డాక్టర్ అందెశ్రీ

భూదాన్‌పోచంపల్లి : మతరహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత, ప్రముఖ కవి డా.అందెశ్రీ అన్నారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లిలో కృష్ణవేణి స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన 71వ స్వాతంత్ర్యదినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర గీతమైన 'జయజయహే తెలంగాణ' గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని కోరారు. అనంతరం కృష్ణవేణి స్కూల్ యాజమాన్యం అతన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్, స్థానిక సర్పంచు తడ్క లతావెంకటేశ్, ఉపసర్పంచు ఎన్నం శివకుమార్, కేటీఎస్ డైరెక్టర్ వంగూరి పాండు, ప్రిన్సిపాల్ యుగంధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జయజయహే తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపిస్తున్న డా.అందెశ్రీ